ప్రతి కుటుంబానికి అండగా ఉంటాం

● ఎమ్మెల్యే కరణం, వెంకటేష్


వేటపాలెంలో లబ్ధిదారుడికి పింఛను మంజూరు పత్రం ఇస్తున్న వెంకటేష్

చీరాల/వేటపాలెం: ప్రతి కుటుంబానికి తాము అండగా ఉంటామని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. చీరాల, వేటపాలెం మండలాల పరిధిలో నూతనంగా మంజూరైన పింఛన్లను గురువారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చీరాల మున్సిపాలిటీ పరిధిలో 426 మందికి చీరాల రూరల్ పరిధిలో 361 మందికి సామాజిక పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందించడంలో వెనకడుగు వేయడం లేదన్నారు. నియోజవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ మాట్లాడుతూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందని వారుంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుంబానికి అండగా ఉంటున్నాయన్నారు. వేటపాలెం మండలంలో నూతనంగా 306 మందికి పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, అర్బన్ ఫైనాన్స్ డైరక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్‌లు పల్లపోల శ్రీనివాసరావు, కావూరి రమణారెడ్డి, పీఏసీఎ చైర్మన్ బీ కేశవులు, లలిత రాజశేఖర్, గోలి స్వాతి, చీమకుర్తి బాలకృష్ణ, రామన్నపేట సర్పంచ్ కందేటి రమణ, ఉప సర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, చీరాల, వేటపాలెం ఎంపీడీఓలు నేతాజీ, రూతమ్మ, తహశీల్దార్ అశోక్‌వర్ధన్, మాజీ సర్పంచ్‌లు కట్టా గంగయ్య, పులి వెంకటేశ్వర్లు, బట్టా లీలాప్రసాద పృథ్వీ చంద్రమోహన్, జంగిలి రాముడు పాల్గొన్నారు.

రానున్నది జగనన్న ప్రభుత్వమే

● శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


పింఛన్ పత్రం అందజేస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

మేదరమెట్ల: రానున్న ఎన్నికల్లో మరళా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేది వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వమే అని శాప్‌నెట్ చైర్మన్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. కొరిశపాడు మండలంలో నూతనంగా మంజూరు అయిన పింఛన్ల పంపిణీ రెండో విడత కార్యక్రమానికి ఆయన గురువారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ యువతను మోసం చేసి చంద్రబాబు నాయుడు వదలకోట్లు దోచుకుంటే ఆయనకు మద్దతు ఇస్తానంటూ పవన్‌కల్యాణ్ అనడం దొంగలు దొంగలు కలసి ఊర్లు పంచుకున్నట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. చెప్పింది చేయడంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ ఒక్కడే ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తాడన్నారు. కార్యక్రమంలో 316 నూతన పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుశీల, ఎంపీడీవో సురేష్‌బాబు, ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, పలు గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పారదర్శకతే ప్రామాణికంగా ప్రభుత్వ పాలన

● నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆమంచి


ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఆమంచి కృష్ణమోహన్

మార్టూరు: అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించేందుకు పార్టీ, కుల, మత, వర్గ రహితంగా పారదర్శకతనే ప్రామాణికంగా తీసుకొని ప్రభుత్వం కృషి చేస్తుందని పర్చూరు నియోజక వర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం రాత్రి కోనంకి గ్రామంలోని ముస్లిం కాలనీ, ఇతర ప్రాంతాల్లో పర్యటించి స్థానికులతో మాట్లాడారు. జన్మభూమి కమిటీల పేరుతో వివక్ష చూపటం, ఇంటిపై పార్టీ జెండాలు పెడితేనే ప్రభుత్వ పథకాలు అందిస్తామని ఇబ్బందులకు గురిచేయటం జగనన్న ప్రభుత్వ హయాంలో కాగడా వేసి వెదికినా కనిపించవని ఆమంచి అన్నారు. ఈ సందర్భంగా తిరుగుతూ ఆయన నవరత్న పథకాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరి స్వగ్రామం కోనంకిలో ఆమంచికి మాజీ డైరీ చైర్మన్ ఉప్పలపాటి చెంగలయ్య, మండల ఉపాధ్యక్షుడు శివకృష్ణ, సీనియర్ నాయకుడు ఉప్పలపాటి అనిల్, సర్పంచ్ జొన్నలగడ్డ రేణుక, గురవయ్యలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా శాంతిబాయి, మాజీ ఏఎంసీ చైర్మన్ జాష్టి వెంకట నారాయణబాబు, మండల కన్వీనర్ పఠాన్ కాలేషావలి, గడ్డం మస్తాన్ వలి, సులేమాన్, జంపని వీరయ్య, స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

● ఎమ్మెల్యే కరణం


డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కరణం

చీరాల: అభివృద్ధి పనుల్లో అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సూచించారు. చీరాల మున్సిపాలిటీ పరిధిలో ముంతావారి సెంటర్‌లో రూ. 10 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. డ్రైనేజీ నిర్మాణం పనుల వల్ల ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందుల లేకుండా చూడాలన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. వీర వెంట మున్సిపల్ ఏఈ శైలజ, సిబ్బంది ఉన్నారు.

పారదర్శక పాలన సీఎం జగన్‌తోనే సాధ్యం

● గడప గడపలో వెంకటేష్


వార్డులో లబ్ధిదారులతో మాట్లాడుతున్న వెంకటేష్

చీరాల: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ప్రత్యేక లబ్ధి చేకూరాలన్న ధ్యేయంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పారదర్శక పాలన అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. గురువారం రాత్రి చీరాల పట్టణంలోని 7వ వార్డులోని శృంగారపేట సచివాలయ పరిధిలోని రెడ్డిపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత ప్రభుత్వ పాలన అంతా స్కాంలతో నిండిపోయిందన్నారు. చంద్రబాబు అరెస్ట్ వెనుక ప్రభుత్వ తొందరపాటు, ప్రతీకారం, కక్ష వంటివి లేవన్నారు. కార్యక్రమంలో అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాబ్జి, వార్డు కౌన్సిలర్ యాతం జ్యోతి, ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, వార్డు కౌన్సిలర్లు మల్లెల లలిత, ఎం సాంబశివరావు, గోలి స్వాతి, వార్డు నాయకులు ఎం మేరిబాబు, యాతం సునీల్, జోహానమ్మ, సంగీతరావు, సుబ్బారావు, ఇజ్రాయేల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

హిందీతో మెరుగైన ఉపాధి అవకాశాలు

వేటపాలెం: ప్రపంచంలో హిందీ భాష ప్రస్తుతం మూడో స్థానంలో ఉందని, మన జాయతీ భాషా అధ్యయనంతో మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు చేజిక్కించుకోవచ్చని ఎంఈఓ ఇసునూరి పురుషోత్తం పేర్కొన్నారు. మండల పరిధిలోని పందిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో గురువారం హిందీ భాషా దినోత్సవరం ఘనంగా నిర్వహించారు. క్రీడా వికాస కేంద్రంలో ఏర్పాటు చేసిన హిందీ ప్రదర్శన ఎంఈఓ ప్రారంభిచారు. ఎంఈఓ మాట్లాడుతూ భాషను కేవలం చదువు మార్కుల కోసం మాత్రమే కాకుండా జీవనోపాధి మార్గంగా మలుచుకోవాలన్నారు. హిందీ ఉపాధ్యాయులు లలితా పరమేశ్వరి, ప్రస న్నాంజనేయులు హిందీ గొప్పదనాన్ని వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం బి వెంకటేశ్వరావు, ఉపాధ్యాయుడు ఉ వేణుగోపాలరావు, కటకం వెంకట నారాయణ, బుద్ధి మోహనరావు, విజయ వర్ధన్ రాజు, ఎద్దు రత్నం, శివ శంకర్, చైతన్య పాల్గొన్నారు.వేటపాలెం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల్లో జాతీయ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం దుర్గాప్రసాదు, వీ జయలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యద్దనపూడి: హిందీభాషా దేశ ఐకమత్యాన్ని పెంపొందిస్తోందని ప్రతి ఒక్కరూ మాతృభాషతో పాటు హిందీభాషను కూడా నేర్చుకోవాలని హెచ్‌ఎం దేవేంద్రరావు అన్నారు. యద్దనపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం హిందీ ఉపాధ్యాయురాలు గాయత్రిదేవి ఆధ్వర్యంలో హిందీగేయాలు, కవితల పోటీలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆటల పోటీలకు విద్యార్థుల ఎంపిక

అద్దంకి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపికలో మండల స్థాయిలో స్థానిక కాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో బొమ్మనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ పోటీల్లో విజేతగా నిలిచి నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిని పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు శ్రీమన్నారాయణ మూర్తి, ఎస్ నాగేశ్వరరావు, కోవి శ్రీనివాసరావు, పీ శంకరరావు, దామా నాగేశ్వరరావు, పీ వెంకట్రావులు విద్యార్థులను వారికి శిక్షణ ఇచ్చిన పీఈటీ కే హనుమంతరావును అభినందించారు. టెన్నికాయిట్ పోటీల్లో గుర్రం ఆకాశ్, తిగిరిశ పూర్ణమణికంఠ, సీనియర్ బాలికల విభాగంలో కామేపల్లి సాయి భరత్, కంచర్ల సాంబశివ, జూనియర్ బాలికల విభాగంలో గుర్రం నవ్య, తన్నీరు జ్యోతీశ్వర జూనియర్ బాలికల షాట్‌పుట్‌లో గుర్రం నవ్య రెండో స్థానంలో నిలిచారు.

ఈఓపీఆర్డీగా వేణు

చినగంజాం: మండల పంచాయతీరాజ్ విస్తరణాధికారిగా ఎస్ వేణుగోపాల కృష్ణమూర్తి గురువారం బాధ్యతలు చేపట్టారు. ప్రకాశం జిల్లా గృహ నిర్మాణశాఖ ప్రధాన కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన ఆయన పదోన్నతిపై ఇక్కడ విధుల్లో చేరారు. ఈ మేరకు నియామక పత్రాన్ని ఎంపీడీవో కే స్వరూపరాణికి అందజేశారు. అనంతరం ఆయన ఎంపీపీ కోమట్ల అంకమ్మరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు జీవీవీ రాఘవరెడ్డి, మండల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్‌లు పాల్గొన్నారు.

చల్లా కాశయ్య సేవలు మరువలేనివి

అద్దంకి: సామాజిక సేవా కార్యకర్త, కంటి దానం ప్రోత్సాహకుడైన చల్లా కాశయ్య సేవలు మరువలేనవి అని రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ అధ్యక్షుడు చిన్ని మురళీ కృష్ణ అన్నారు. ఆయన దశ దినఖర్మ సందర్భంగా సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సభలో అధ్యక్షుడు మాట్లాడుతూ కాశయ్య రోడ్డులో ఎక్కడ గుంత ఏర్పడినా ఆ గుంతలను పూడ్చడంతోపాటు, కంటిదాన, రక్తదాన ప్రోత్సాహకుడిగా మంచి పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ఆయన బాటలో యువత నడవాలని చెప్పారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

బల్లికురవ: మండలంలోని కూకట్లపల్లి మాజీ సర్పంచ్ ఇప్పల పెదనాసరరెడ్డి (82) అనారోగ్యంతో గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతూ గురువారం చనిపోయారు. నాసరెడ్డి తండ్రి లాలపరెడ్డి 30 సంవత్సరాల పాటు నాసరరెడ్డి 17 ఏళ్ల పాటు సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి పాటుపడ్డారు. నరసరావుపేట సీనియర్ రాజకీయవేత్త కాసు బ్రహ్మానందరెడ్డికి అత్యంత ముఖ్యుడు. జైఆంధ్రా ఉద్యమంలో నాసరరెడ్డి 13 రోజుల పాటు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. మృతుడికి భార్య సీతామహాలక్ష్మి, ఇరువురు కుమారులు కలరు. భౌతికకాయానికి గ్రామ సర్పంచ్ ఇప్పల అయ్యప్పరెడ్డి, ఎంపీటీసీ, మండల ఉపాధ్యక్షుడు ఇప్పల వెంకట సుబ్బారెడ్డి, స్థానిక నేతలు చిన నాసరరెడ్డి నర్సిరెడ్డి, అంజిరెడ్డి తదితరులు కుటుంబ సభ్యులను ఓదార్చారు.

'మ్యాజిక్ ఆఫ్ ఫిజిక్స్' పుస్తకం ఆవిష్కరణ

అద్దంకి: కట్టా రామకోటేశ్వరరావు ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న డాక్టర్ అబ్దుల్ నాయీం రచించిన మ్యాజిక్ ఆఫ్ ఫిజిక్స్ (భౌతిక శాస్త్ర మంత్రం) పుస్తకాన్ని గురువారం అవిష్కరించారు. కార్యక్రమం కళాశాలలో నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ మోహనరావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ పుస్తకం చదవడం మొదలు పెట్టిన దగ్గర నుంచి భౌతిక శాస్త్రంపై బలమైన ఆసక్తిని కలిగిస్తుందన్నారు. మనస్సుకు ఆకట్టుకునేందుకు రచయిత రూపొందించిన 20 ఆసక్తికర ప్రశ్నలకు సమాధానంపై పాఠకులు ఆకర్షితులవుతారని చెప్పారు. ఈపుస్తకాన్ని విద్యార్థులు, పెద్దలు, అంతా చదవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

పిల్లల సంఖ్య తప్పనిసరిగా పెంచాలి

కారంచేడు: అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల సంఖ్య చాలా తక్కువగా ఉందని, సంఖ్య పెంచుకోకుంటే సెంటర్ పరిస్థితి కష్టమేనని ఎంపీడీఓ డీ విజయలక్ష్మి అన్నారు. గురువారం ఆమె మండలంలోని జరుబులవారిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలతో పాటు, అక్కడే ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదుతో పాటు, వారిలో ఉన్న నైపుణ్యాలు బాగున్నాయన్నారు. నిర్మాణంలో ఉన్న సచివాలయ భవనాన్ని ఆమె పరిశీలించి త్వరగా పూర్తి చెయ్యాలని ఆదేశించారు.

జేఏఎస్ సర్వేకు సహకరించాలి

బల్లికురవ: ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఇంటింటా సర్వే టీమ్‌లకు సహకరించాలని గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి రమీజ్ అహమ్మద్ గురువారం తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ సచివాలయ, వలంటీర్లు, ఆశ వర్కర్లు టీమ్‌గా ఏర్పడి శుక్రవారం నుంచి దీర్ఘకాల వ్యాధులతో బాధపడే వారిని, పోషకాహార లోపంతో బాధపడే బాలింతలు, గర్భిణులు, చిన్నారులను గుర్తిస్తామన్నారు.

వైఎస్సార్ చేయూతకు 3204 దరఖాస్తులు

బల్లికురవ: ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు తోడ్పాడు ఇచ్చేందుకు ప్రవేశపెట్టిన వైఎస్సార్ చేయూతలో మండలంలోని 3204 మంది మహిళలు దరఖాస్తులు అందజేశారని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ తెలిపారు. 20 సచివాలయాల నుంచి అందిన దరఖాస్తులను ప్రభుత్వానికి నివేదించామని, త్వరలో మహిళల ఖాతాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ. 18750 నగదు జమచేస్తారని ఎంపీడీవో వివరించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

చీరాల అర్బన్: జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులకు గురువారం ఈపూరుపాలెం జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ-1 పి.సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. పాఠశాలకు చెందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు దాసరి సరళకుమారి, వ్యాయామ ఉపాధ్యాయురాలు రోజ్ హెల్మాలు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డునందుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎ.పద్మిని, ఎంఈఓ-2 సుధారాణి, హెచ్‌ఎం కె.హనోరా, విశ్రాంత ఎంఈఓ ఝాన్సీ, సుధాకర్, దాసరి జయరాజ్, ఎస్‌ఎంసీ చైర్మన్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఆరోగ్యానికి దోహదం

మార్టూరు: పాఠశాల స్థాయి నుంచి క్రీడలు విద్యార్థుల శారీరక, మానసిక ధృఢత్వానికి దోహద పడటమే కాక ఉపాధి ఉద్యోగ అవకాశాలు సైతం కలుగుతాయని జెడ్పీ వైస్ చైర్మన్ చుండి సుజ్ఞానమ్మ అన్నారు. వలపర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన మండల స్థాయి ఆటల పోటీల కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓ వస్రాం నాయక్, ప్రేమలత, హెచ్‌ఎం ఎం నిర్మల పాల్గొన్నారు.